‘ఆరు గ్యారంటీ’ల అమలు ఖాయం


ఎర్రకుంట తండాలో మాట్లాడుతున్న కొమ్మూరి


జనగామ: కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులకు కండువా కప్పుతున్న కొమ్మూరి

● కాంగ్రెస్ జనగామ అభ్యర్థి ‘కొమ్మూరి’

జనగామ రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీంలను అమలు చేయడం ఖాయమని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చీటకోడూర్ ఎర్రగొల్లపహాడ్, ఎర్రకుంట తండ, పెద్దపహాడ్, గోపిరాజుపల్లి, పెద్దపహాడ్, వెంకిర్యాల గ్రామాల్లో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనగామలోనే ఉంటానని, అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని కోరారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారని చెప్పారు. ధరణి పేరుతో మోసం చేశారని తెలిపారు. ఏ గ్రామంలో చూసినా ఇందిరమ్మ ఇళ్లే కనిపిస్తున్నాయని చెప్పారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారం రాగానే ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా కొమ్మూరి సమక్షంలో పెద్దపహాడ్‌లో బీజేపీ నాయకుడు హరిప్రసాద్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో యూత్ జిల్లా అధ్యక్షుడు బనుక శివ రాజ్, మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిర, ఎంపీటీసీలు మెరుగు బాలరాజు, సర్పంచ్ గుండా శ్రీలత శ్రీధర్‌రెడ్డి, చిర్ర సత్యనారాయణరెడ్డి, కొత్త కరుణాకర్, ధర్మ గోవర్ధన్, కట్ట కృష్ణ, తాటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో గెలవబోతున్నా..

జనగామ: జనగామ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలవబోతున్నానని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శామీర్‌పేటకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ బనుక బాలరాజ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ చాడ గొండ రాంరెడ్డి, జిల్లా నాయకులు తొట్టే కృష్ణ, బషీర్ అన్‌రెడ్డి, సంజీవరెడ్డి, రాములు సహా మరో 100 మంది పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి స్వాగతించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సర్వల నర్సింగరాజు, బనుక శివరాజ్ యాదవ్, గనిపాక మహేందర్, జినుకల రాజు, కృష్ణారెడ్డి, సుధాకర్, లక్ష్మీనారాయణ, ఆనందం పాల్గొన్నారు.


ఎర్రగొల్లపహాడ్‌లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి గొర్రెపిల్లను బహూకరిస్తున్న కార్యకర్తలు

29వ వార్డులో..

పట్టణంలోని 29వ వార్డులో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు దివ్య ప్రశాంత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో షమిన, రమేశ్, చింతకింది నరేశ్, ఖాదర్ షరీఫ్, కుకాట్ల సుజాత, మౌనిక, ప్రియాంక, వనజ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపించాలి

చేర్యాల(సిద్దిపేట): కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోడలు కొమ్మూరి ప్రియాంకరెడ్డి కోరారు. మండలంలోని ఆకునూరులోని బీరప్ప ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. గడచిన పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ అన్ని వర్గాలకు న్యాయం చేయకూరేలా 6 గ్యారంటీ పథకాలను రూపొందించిందని తెలిపారు. ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. స్థానికుడైన కొమ్మూరిని గెలిపిస్తే సమస్యల పరిష్కారంతోపాటు అభివృద్ధి కోసం పాటుపడతాడని తెలిపారు. అనంతరం కురుమ కులస్తులు బీరప్ప గుడి, ప్రహరీ నిర్మాణం, గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని కోరగా చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్, నాయకులు రఘువీర్, అహ్మద్, రాజేశ్వరి, కురుమ కులస్తులు కనకయ్య, సంపత్, నానిబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


చేర్యాల: కాంగ్రెస్‌లో చేరిన వారితో రాకేశ్‌రెడ్డి

చేరికలు..

చేర్యాల(సిద్దిపేట): ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రధాన పార్టీల్లోకి చేరికలు జోరు కొనసాగుతున్నాయి. మండలంలోని నాగపురి మాజీ సర్పంచ్ చిరుమల్ల నర్సింహులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన ప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కడవేర్గు గ్రామ హమాలీ సంఘం సభ్యులు పలువురు కొమ్మూరి కుమారుడు రాకేశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, నాయకులు పర్పాటకం లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి

బచ్చన్నపేట: ప్రజలకు అందుబాటులో ఉండే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని సీనియర్ నాయకుడు నల్లగోని బాలకిషన్‌గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని పలు వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, వేణువందన బుర్రా బాలమణి, సందెల రాము, శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం

లింగాలఘణపురం: జీడికల్ వీరాచల రామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయల విక్రయానికి డిసెంబర్ 4న వేలం నిర్వహించనున్నట్లు ఈఓ శేషభారతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారంతా రూ.50వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు. హక్కు దక్కిన వారికి 2024 జనవరి 1 నుంచి 2024 డిసెంబర్ 31 వరకు గడువు ఉంటుందని వివరించారు.

బాధిత కుటుంబానికి చేయూత

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన రాగుల జంపయ్య (28) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఆ కుటుంబ సభ్యులకు 2009–10 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.19,400 ఆర్థికసాయం అందజేశారు. జంపయ్య తల్లిదండ్రులు చదువుకొనే రోజుల్లోనే మృతి చెందడంతో జంపయ్య సోదరి పద్మ ఒకతే ఉండడంతో స్నేహితులంతా కలిసి అంత్యక్రియలు చేసి ఆర్థికసాయం అందజేశారు.

ఆర్థికసాయం

మండల కేంద్రంలో నీలం రాంచందర్ (56) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఆదివారం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బాధితకుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ మండల నాయకుడు కారంపురి చంద్రయ్య 50 కిలోల బియ్యం అందజేశారు.

బీజేపీ పథకాలతో బీఆర్‌ఎస్ ప్రచారం

● చేసింది గోరంత.. చెబుతున్నది కొండంత
● బీజేపీ జనగామ అభ్యర్థి దశమంతరెడ్డి

జనగామ/నర్మెట/బచ్చన్నపేట/తరిగొప్పుల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూపిస్తూ బీఆర్‌ఎస్ మోసపూరితంగా ప్రచారం చేసుకుంటోందని బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండల కేంద్రాల్లో, జనగామ పట్టణంలోని 11వ వార్డులో ఆదివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారం అనంతరం కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పేరుకే అభివృద్ధి.. చేసింది గోరంత.. చెప్పుకుంటున్నది కొండంత. నియోజక వర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, కేసీఆర్ కిట్లు, రైతు వేదికలు, ఉపాధిహామీ పనులు, సీసీరోడ్లు, మురుగు కాల్వలు, హరిత హారం, వీదిలైట్లు, గ్రామపంచాయతీలకు 90 శాతం నిధులు, అంగన్‌వాడీలు, పౌష్టికాహార కేంద్రాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఉచిత బియ్యం తదితర సంక్షేమ పథకాలన్నీ కేంద్రప్రభుత్వ భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో అమలు జరుగుగుతున్నాయని, ప్రజలు గమనించాలని అన్నారు. రూ.85 వేలకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ప్రశ్నార్థకమైందని, ఉపాధి ఉద్యోగాలు కరువై యువత రోడ్డున పడ్డారని, రుణమాఫీ జరగలేదని, కొత్తరేషన్ కార్డులు లేవని అన్నిరంగాల వారిని మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. జనగామ నియోజకవర్గ సమాగ్రాభివృద్ధికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు బేజాడి బీరప్ప, బక్ల శ్రీనివాస్, ఉడుగుల రమేష్, సౌడ రమేష్, సొక్కం అనిల్, కొన్నె రాజు, జంగ వీరకుమార్, శిలువేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


జనగామ: 11వ వార్డులో మాట్లాడుతున్న ఆరుట్ల

జనగామలో బీజేపీ జెండా ఎగదరం ఖాయం

జనగామ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. పలు గ్రామాల్లో ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు.

బీజేపీతోనే తెలంగాణలో అభివృద్ధి

రఘునాథపల్లి: బీజేపీతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని కర్ణాటక ఓబీసీ ఎమ్మెల్యే మహేశ్ తెలిపారు. మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మితండా, మాదారం, దాసన్నగూడెం, వెల్డి, అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, రఘునాథపల్లి గ్రామాల్లో ఆ పార్టీ అభ్యర్థి గుండె విజయరామారావుకు మద్దతుగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మహేశ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకంగా నిలిచిన బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాలను సామాన్యులకు అందించడంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. ఉద్యోగాల భర్తీ, దళిత ముఖ్యమంత్రి, దళితబంధు పేరిట అధికార పార్టీ దగా చేసిందన్నారు. హామీలు విస్మరించి ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని సూచించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాసమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వల్లాల వెంకటేశ్ యాదవ్, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు కావటి ముత్యాలు యాదవ్, జేరిపోతుల సుధాకర్, దర్శనాల రవి, ద్వావర రాజు, కల్వగూరి ప్రభాకర్, మల్కపురం శ్రీకాంత్‌గౌడ్, రవి, కొమురయ్య, వెంకట్‌రెడ్డి, రంగు రాజశేఖర్ పాల్గొన్నారు.

కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోకండి


సీతతండాలో మాట్లాడుతున్న ఇందిర


ధాగల్లులో మాట్లాడుతున్న సింగపురం ఇందిర

● కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి ఇందిర

చిల్పూరు/స్టేషన్‌ఘన్‌పూర్/వేలేరు: సాధారణ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకునేందుకు సీఎం కేసీఆర్ ఆయన బలగం మాయమాటలు చెబుతుందని, ఇక వారి మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని, ఈ సారి మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్, వేలేరు మండలాల్లోని పలు గ్రామాలు, తండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా నాన్న స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడని, దేశ మాజీ ప్రధాని ఇందిరమ్మపై అభిమానంతో నాకు ఇందిర అని పేరుపెట్టారని, ఆస్తులు సంపాదించేందుకు రాజకీయాల్లోకి రాలేదని, మా నాన్న ఆశయాలు, కోరిక మేరకు వచ్చానని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీపై, అభ్యర్థి కడియం శ్రీహరిపై ఫైర్ అయ్యారు. వాస్తవానికి రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందించింది కాంగ్రెస్ హయాంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, అయితే కడియం శ్రీహరి తానే దేవాదుల సృష్టికర్త అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. నాయకులు జెడ్పీటీసీ మారపాక రవి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు యాదగిరి, పాశం శిరీషసురేష్, నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, చేపూరి చిరంజీవి, శిరీష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కె.మహేందర్, ఐలపాక శ్రీను, తీగల మహేందర్, యశ్వంతరెడ్డి, మూల నాగరాజు, గడ్డమీది సురేష్, మామిడాల యాదవరెడ్డి, ఇల్లందుల యాదగిరి, జక్కుల రాజయ్య, మూల నాగరాజు, గొల్లపల్లి వాసు, తాటి సునీల్, నల్ల ఎల్లయ్య, గనగోని నవీన్, కోల రమేష్, నారగోని పరమేష్, కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ జల్తారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలందరు సింగపురం ఇందిరకు అండగా నిలవాలి

జఫర్‌గఢ్: సింగపురం ఇందిరకు మాదిగలంతా అండగా నిలవాలని దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ కోరారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇల్లందుల బాబు, నాయకులు రడపాక డానియల్, మారపల్లి బాబు, కలకోట అనిల్‌కుమార్, ఆశోక్ పాల్గొన్నారు.

రైతుల సమగ్రాభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం


ధర్మసాగర్: మాట్లాడుతున్న కడియం శ్రీహరి


ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

● బీఆర్‌ఎస్ ఘన్‌పూర్ అభ్యర్థి ‘కడియం’

ధర్మసాగర్: రైతుల సమగ్రాభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యమని ఆ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి తెలిపారు. మండలంలోని మల్లక్‌పల్లి, ధర్మపురం, పెద్దపెండ్యాల, నారాయణగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడక ముందు చాలీచాలని కరెంటుతో పంట పోలాలు ఎండిపోతుండేవని, సరిపడా సాగునీరు అందక బీడు భూములుగా మారేవని గుర్తు చేశారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ అనేక ప్రాజెక్టులు నిర్మించి చివరి ఆయకట్టుకూ సాగునీరు అందించడంతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గాన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, డీసీసీబీ డైరెక్టర్ గున్‌రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మునిగెల రాజు, మునిగాల యాకుబ్, ఆకారపు అన్నమ్మ, గొర్లెన సమ్మక్క, ఎర్రబెల్లి శరత్, కర్ర సోమిరెడ్డి, నాయకులు వల్లపురెడ్డి రాంరెడ్డి, తోట నాగరాజు, బొడ్డు ప్రభుదాస్, బొడ్డు సోమయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీల వర్గీకరణ విషయంలో ఏళ్ల తరబడి మాదిగలను గా చేస్తున్న కాంగ్రెస్, బీజేపీకి ప్రస్తుత ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కడియం శ్రీహరి కోరారు. డివిజన్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశానికి మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్ అధ్యక్షత వహించగా శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా దండోరా ఉద్యమం ప్రారంభం కాగా 2014 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాన్చుడు ధోరణితో జాప్యం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పట్టించుకోవడం లేదని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసినా బీజేపీ జాప్యం చేస్తోందని తెలిపారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్, చేపూరి వినోద్, టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కేదాసి మోహన్, సంజీవ, వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్షులు చిన్నస్వామి, రాజేశ్‌ఖన్నా పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్: అభివాదం చేస్తున్న కడియం శ్రీహరి, టీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

కడియం శ్రీహరి కూతుళ్ల ప్రచారం

కడియం శ్రీహరి గెలుపు కోసం ఆయన కూతుర్లు డాక్టర్ కావ్య, రమ్య, దివ్య డివిజన్ కేంద్రంలో విస్తత ప్రచారం చేపట్టారు. దివ్య ఓ హోటల్ వద్ద పూరీలు చేస్తూ ప్రచారం నిర్వహించారు.

కడియం శ్రీహరికి ఈపీబీడీఓ మద్దతు

కడియం శ్రీహరికే సంపూర్ణ మద్దతు అందిస్తామని ఈపీబీడీఓ (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ బయోడీజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ అధ్యక్షుడు లింగంపల్లి చంద్రశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించేలా కృషి చేస్తామన్నారు.

బీఆర్‌ఎస్‌కే దళితుల మద్దతు

వేలేరు: బీఆర్‌ఎస్‌కే ఘన్‌పూర్ నియోజకవర్గంలోని దళితుల మద్దతు ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొయ్యడ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో రమేశ్ మాట్లాడారు. ఎస్సీ సెల్ కోకన్వీనర్ చాడ కుమార్, మాజీ సర్పంచ్‌లు విజయపురి మల్లిఖార్జున్, ఏలూరి వీరయ్య, హన్మకొండ రాజు, ఉపసర్పంచ్ గొవింద సురేశ్, వెంకటస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.


హోటల్‌లో పూరీలు కాలుస్తున్న దివ్య

లింగాలఘణపురం: కడియం శ్రీహరికి జిల్లాలోని ముదిరాజ్ కులస్తుల మద్దతు ఉంటుందని మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నీల రాజు తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన మత్స్య కార్మికుల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు నీల గోపాల్, మండల కార్యదర్శి యాకయ్య, స్థానిక అధ్యక్షుడు సత్తయ్య, నాయకులు ప్రభాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కుందారంలో మాజీ జెడ్పీటీసీ రంజిత్‌రెడ్డి, జీడికల్‌లో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కులసంఘాల అభివృద్ధికి..

చిల్పూరు: కుల సంఘాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే పాటుపడిందని జెడ్పీ, గ్రంథాలయ, చిల్పూరు ఆలయ చైర్మన్లు సంపత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. మండలంలో మల్కాపూర్, పల్లగుట్ట గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. జనగాం యాదగిరి, మామిడాల లింగారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, వెన్నం మాదవరెడ్డి, జీడి రమేశ్, జడి జాన్, జయప్రకాష్, చంద్రయ్య, పెద్ది రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవకుడినవుతా..


మద్దూరు: ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి


చేర్యాల: బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పల్లా

● బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే 5 ఏళ్లు సేవకుడిగా పని చేస్తానని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పార్టీకి అడుగడుగునా జనాదరణ ఉందని, బీఆర్‌ఎస్ బలోపేతానికి అద్భుతమైన నాయకత్వం ఉందని చెప్పారు. మద్దూరు మండలంలోని నర్సయపల్లి, దూల్మిట్ట మండల కేంద్రంతోపాటు లింగాపూర్, తోర్నాల, జాలపల్లి, చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల, కమలాయపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. మూడు నెలల్లోనే దూల్మిట్ట మండలంలో సమీకృత కార్యాలయాల ఏర్పాటుకు నిధులు తీసుకొస్తానని చెప్పారు. చేర్యాల, జనగామలకు చేర్యాల డివిజన్ కావాలని సీఎంను కోరగా మొదటి విడతలోనే జీఓ విడుదల చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే మూడు వేలకు మించి ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్ని పార్టీలూ మారడని ఎద్దేవా చేశారు. తొలుత రాజేశ్వర్‌రెడ్డి నర్సయపల్లి, దూల్మిట్టలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన పద్మాశాలి, కుమ్మరి, ముదిరాజ్‌లు పల్లా గెలుపు కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, బీఆర్‌ఎస్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, మద్దూరు మండల రైతుబంధు, పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, సర్పంచ్ బద్దిపడిగె లలిత కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

చేర్యాల(సిద్దిపేట): నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన 200 మంది యువకులు, మహిళలు బీఆర్‌ఎస్‌లో చేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీగ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉందని, సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. సంపద పెంచి పేదలకు పంచడమే సర్కారు విధానమన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.


జనగామ: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో పల్లా సతీమణి నీలిమ

బీడీలు చుడదాం.. మహిళల ఓటు పడదాం!

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ మేర్గు కృష్ణ, మాజీ ఎంపీటీసీ కృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓ ఇంటి వద్ద బీడీలు చుట్టి కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మహిళను కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలిపారు.

పల్లా గెలుపు నల్లేరు మీద నడకే..

నర్మెట: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడక మాత్రమేనని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు చింతకింది సురేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల మాట దేవుడెరుగు అని, ఆరునెలలకో ముఖ్యమంత్రి కథ ఉంటుందని తెలిపారు. కేసీఆర్ కోరిక మీద కేంద్ర ఎన్నికల కమీషన్ రైతుబంధుకు అనుమతి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, రాష్ట్ర నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాశెట్టి బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.


అయినాపూర్‌లో బీడీలు చుడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీఆర్‌ఎస్‌లో చేరిక

జనగామ: పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ ఆయా పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరగా ఆయన సతీమని నీలిమ వారికి కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించి జనగామ అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కోరారు.

రాజేశ్వర్‌రెడ్డికే పట్టం కట్టాలి

బచ్చన్నపేట: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డికే పట్టం కట్టాలని ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు కోరాన్నారు. మండల కేంద్రంతోపాటు గోపాల్‌నగర్‌లో ఇంటింటి ప్రచాచం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుర్రపు బాల్‌రాజు, మల్లారెడ్డి, పూర్ణచందర్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను అందిస్తాం..

నియోజకవర్గ ప్రజలకు ఘట్‌కేసర్ వద్ద ఉన్న నీలిమ ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తామని పల్లా తనయుడు అపురూప్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిం,చి మాట్లాడారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పిన్నింటి కావ్యశ్రీ, రాధ, మమత, బాల్‌రాజు, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, షబ్బీర్, గోవర్ధన్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి , నరేందర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.